కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్‌వీ నాయకుడు షోయబ్

నీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్‌వీ నాయకుడు షోయబ్, మాజీ ఎంపీపీ రాజు గౌడ్

మిర్యాలగూడ, జనవరి 5 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ ఆదివారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి పుష్పగుచ్ఛం అందించగా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని కేసీఆర్ సూచించినట్లు షోయబ్ తెలిపారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన రాజు గౌడ్

మర్రిగూడ : మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ ఆదివారం ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భాగ్యమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మాడ్గులపల్లి, జనవరి 5 : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి మండలంలోని చర్లగూడెం గ్రామంలో భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు మారుతి వెంకట్‌రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సాలయ్య, చింతకాయల సైదులు, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే జూలకంటి..

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఎమ్మెల్సీని పరామర్శించారు. ఆయన వెంట సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

పాపానాయక్‌కు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ

మాజీ సర్పంచ్ పాపానాయక్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట (దేవరకొండ), జనవరి 5 : చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాపానాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరబాద్‌లోని అవేర్ గ్లోబల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం పాపానాయక్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అయన వెంట తరిగోవర్ధన్, రాచనూరి శ్రీను, లక్ష్మి, పాల్గొన్నారు.

లక్ష్మయ్యకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల పరామర్శ

లక్ష్మయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మర్రిగూడ, జనవరి 5 : మండలంలోని ఎరగండ్లపల్లికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు వల్లెంల సంతోశ్ యాదవ్ తండ్రి లక్ష్మయ్య శనివారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. హైదరాబాద్‌లోని కామినేని దవాఖానలో చికిత్స పొందుతుండగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఆయన్ను పరామర్శించారు. సంతోశ్ యాదవ్‌కు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దం శ్రీనివాస్, నాయకులు మెరుగు మురళి, వనపర్తి వెంకటయ్య ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి : జూలకంటి

మిర్యాలగూడ, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి రైతు భరోసా కింద రూ.12వేలు, భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు కూడా ఏటా రూ.12వేలు, రేషన్‌కార్డులు అందిస్తామని ప్రకటించగా వీటిని అర్హులందరికీ వర్తింప చేయాలని కోరారు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని ఎన్నికల ముందు హామి ఇచ్చి రూ.12వేలు ఇస్తామన డమేంటని ప్రశ్నించారు. పథకాల అమలు కోసం పేదలకు ఎలాంటి షరతులు పెట్టొద్దన్నారు. మహిళలకు రూ.2500 ఇవ్వాలని, బస్సుల సంఖ్య పెంచాలని, అదే విధంగా పింఛన్లను పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో రుణమాఫీ కూడా పూర్తి చేయాలన్నారు. ఎంతో మంది ఇండ్ల స్థలాలు, ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని వారందరి సొంతింటి కల నెరవేరే విధంగా వెంటనే డబుల్‌బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఎలాంటి వివక్ష లేకుండా పేదలను గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాల పంపిణీలో పేదలకు అన్యాయం చేస్తే ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్‌నాయక్, రెమడాల పరశురాములు, రొండి శ్రీనివాస్, చౌగాని సీతారాములు, బావండ్ల పాండు పాల్గొన్నారు.

లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న కందాల ప్రమీల

నకిరేకల్, జనవరి 5 : ఇందిరమ్మ ఇండ్ల అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల కమిటీ సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు గ్రామసభల ఇండ్ల స్థలాలు ఇప్పించి ఇండ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్, సభ్యులు ఆకుల భాస్కర్, కొప్పుల అంజయ్య, చెన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిర, వంటెపాక కృష్ణ, ఎరకలి అంజయ్య, గింజల లక్ష్మి, బొడ్డుపల్లి లక్ష్మి, నరసయ్య, వెంకట రంగారెడ్డి, బండమీది యల్లయ్య పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి

చిట్యాల : గుండ్రాంపల్లిలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

నల్లగొండ, రామగిరి 5 : పట్టణంలో నిర్మించిన 5,502 డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులు కల్పించి జనవరి 26 వరకు లబ్ధిదారులకు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా వ్యాప్తంగా డబుల్ బెడ్రూమ్ ఇండ్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇండ్లను సందర్శించి మాట్లాడారు. అనేక చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు జరిగి శిథిలావస్థకు చేరుతున్నాయన్నారు. కొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తయి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి అప్పజెప్పకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ హాశం మాట్లాడుతూ లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6 నుంచి 10 వరకు క్లాక్ టవర్ సెంటర్‌లో రిలే దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటి సభ్యులు సలీం, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, సరోజ ఉన్నారు.

డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పూర్తి చేసి పేదలకు ఇవ్వాలి : సీపీఐ

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు అందించాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ఆదివారం వారు పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో కత్తుల యాదయ్య, ఎండీ జహంగిర్, జోగు లక్ష్మయ్య, నారాయణరెడ్డి, అంజయ్య, యాదయ్య, అశోక్, మైదిన్, వెంకటేశ్, అశోక్, శేఖర్, జంగయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నార్కట్‌పల్లి, జనవరి 5 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 1987 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరు చదువుకున్న రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం చదువు చెప్పిన అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రస్తుత హెచ్ఎం రాములు, అప్పటి హెచ్ఎం ఏనుగు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు బైరు అంజయ్య, కట్టా మోహన్‌రెడ్డి, మారేశం, వీరాచారి, పూర్వ విద్యార్థులు సయ్యద్ జాకీర్ అలీ, శంకరాచారి, కృష్ణయ్య, రాములు, రమేశ్, ధర్మయ్య, వీరమళ్లు, రమేశ్, రామాచారి, ఉషారాణి, రమాదేవి, లక్ష్మి, శ్రీదేవి, అండాలు, మంగమ్మ, వనజారాణి, విజయలక్ష్మి, పద్మ, మంజుల, జ్యోతి పాల్గొన్నారు.

నందికొండలో..

నందికొండ : పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలో సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా తమతో చదివి వేర్వేరు కారణాలతో మృతి చెందిన మిత్రులు ఆంజ్రోస్, మేరీ, మల్లికార్జున, బాలూనాయక్‌కు నివాళులర్పించారు. అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో వసం త, సుదర్శన్, సత్యనారయణ, లక్ష్మి, నాగరత్నం, రాజ్యలక్ష్మి, రజియా సుల్తా నా, రమదేవి, ఈశ్వరమ్మ, వసంత రాంబా బు, అనురాధ, పర్వీన్‌బేగం పాల్గొన్నారు.

నందికొండ : 1989 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

రైతులకు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్

మాట్లాడుతున్న లింగం గౌడ్

మర్రిగూడ, జనవరి 5 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుబంధు సాయం రూ.10వేలను రైతుభరోసా కింద రూ.15వేలకు పెంచుతామని వాగ్దానం చేసిన సీఎం రేవంత్ ఇప్పుడు రైతులకు రూ.12వేలు ఎలా ఇస్తారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెర్కు లింగం గౌడ్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భూమి లేని రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తానని బూటకపు హామీలిచ్చి అడ్డదారిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పటికే రెండు దఫాలుగా అందాల్సిన రైతు భరోసాను ప్రభుత్వం ఎగ్గొట్టిందన్నారు. రైతులను, రైతు కూలీలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో రైతుభరోసాకు వివరాలు తీసుకున్న ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు ప్రమాణ పత్రాలు ఇవ్వాలంటూ గ్రామసభల పేరుతో కాలయాపన చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి అభినవ్

ప్రజల భాగస్వామ్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ : అభినవ్

మిర్యాలగూడటౌన్, జనవరి 5 : ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వాలు, పాలకులు రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండలేరని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్ అన్నారు. పట్టణంలోని బీసీ భవన్‌లో సామాజికవేత్త డాక్టర్ రాజు అధ్యక్షతన జనవిజ్ఞాన వేదిక, ప్రోగ్రెసివ్, సమూహ రైటర్స్ ఫోరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 'రాజ్యాంగం- సవాళ్లు' అనే అంశంపై చర్చా వేదికలో ఆయన హాజరై మాట్లాడారు. రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడంలో మనుషులకు తేడాలున్నాయని, సరైన విధానంలో ఆలోచిస్తే రాజ్యాంగం అందరికీ సమన్యాయాన్ని కల్పించిందన్నారు. జనవిజ్ఞాన వేదిక నాయకుడు మువ్వా రామారావు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ఈ మధ్య సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారని, దాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకుంటే విలువ తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరిప్రభాకర్, విద్యావంతుల వేదిక నాయకుడు అంబటి నాగయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, కుల వివక్ష పోరాట సమితి నాయకులు రెమడాల పరశురాములు, కందుకూరు సుదర్శన్, జె కొండల్‌రెడ్డి, కోలశ్రీనివాస్, డీటీఎఫ్ గణేశ్, మైనారిటీ నాయకులు మౌజం హుస్సేన్, డాక్టర్ సాహితి, అరుణ, సుజాత, హరికృష్ణ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో ముందుండాలి : మాజీ ఎంపీపీ యాదగిరి



క్రీడాకారులకు జెర్సీ అందిస్తున్న మాజీ ఎంపీపీ కల్లూరి యాదగిరి

నార్కట్‌పల్లి, జనవరి 5 : యువత క్రీడల్లో ముందుండాలని మాజీ ఎంపీపీ కల్లూరి యాదగిరి అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్నందున ఇందిరమ్మ కాలనీకి చెందిన రెబల్ టీమ్‌కు ఆదివారం ఆయన జెర్సీ అందించారు. కార్యక్రమంలో దండు రవి, సైదులు, శ్రీను, శంకరయ్య, సైదులు, శంకరయ్య, శ్రీను, జయరాం, సురేశ్, గణేశ్, మహేందర్ పాల్గొన్నారు.

ఆగి ఉన్న బస్సును ఢీ కొన్న లారీ

- బస్సు టైరు కింద పడి మహిళ మృతి

తిప్పర్తి, జనవరి 5 : మండలంలోని దుప్పల్లిపల్లి గ్రామ శివారులో ఆదివారం ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును లారీ వెనుక నుంచి ఢీకొనగా ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం పల్లెపాలెం గ్రామానికి చెందిన సింగోతు నిర్మల(37), వెంకట్‌రావు దంపతులు గత మూడు నెలలుగా హైదరాబాద్‌లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రేషన్ కార్డు బయోమెట్రిక్ వేయడానికి సొంత గ్రామానికి వచ్చి శనివారం రాత్రి ఒంగోలు బస్టాండ్‌లో వీవీ వినాయక ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్‌కు బయల్దేరారు. తిప్పర్తి మండలం దుప్పలిపల్లి గ్రామ శివారులో ప్రయాణికులు కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం బస్సు రోడ్డు పక్కకు ఆగింది. బస్సు బయల్దేరే ముందు ప్రయాణికులు ఎక్కుతుండగా మిర్యాలగూడ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో చివరగా బస్సు ఎక్కుతున్న నిర్మల కింద పడింది. అదే బస్సు టైరు ఆమె మీది నుంచి ముందుకు వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినది. మృతురాలి భర్త వెంకట్‌రావు ఫిర్యాదు మేరకు నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన బస్సు ఆపిన డ్రైవర్ దేవదత్తు, అతివేగంగా, అజాగ్రత్తగా లారీ నడిపి వెనుక నుంచి ఢీకొట్టిన డ్రైవర్ ముబారక్ ఖాన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిప్రశాంత్ తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులున్నారు.

నల్లగొండలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 5 : పట్టణంలోని పలు ప్రాంతాల్లో 11కేవీ విద్యుత్ లైన్‌లకు మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడీఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రకాశంబజార్, మాన్యం చెల్క, మిర్యాలగూడ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయన్నుట్లు పేర్కొన్నారు.

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న వెంకటేశ్వర్లు

నల్లగొండ వాసికి డాక్టరేట్

నల్లగొండ రూరల్, జనవరి 5 : పట్టణానికి చెందిన పున్న వెంకటేశ్వర్లు చరోటర్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ పొందాడు. యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మెహుల్ పటేల్ పర్యవేక్షణలో ఎంపిక చేసిన క్యాన్సర్ నిరోధక ఔషధాల విశ్లేషణాత్మక పద్ధతి, అభివృద్ధి, ధ్రువీకరణ అనే అంశంపై పరిశోధనకు గాను యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా ఈ డాక్టరేట్ అందుకున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపాడు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు 9 మంది ఎంపిక

నల్లగొండ రూరల్, జనవరి 5 : పట్టణంలోని స్టార్ ఫిట్‌నెస్ జిమ్‌లో ఆదివారం నిర్వహించిన ఓపెన్ తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 30 మంది పాల్గొనగా 9 మంది ఎంపికైనట్లు కోచ్ జానిపాష తెలిపారు. ఎంపికైన వారిలో రాయన్, ధనీశ్, సుభాన్, నదీమ్, నితిన్, అస్లామ్‌తో పాటు పలువురున్నారనర్నారు. వీరు ఈనెల 10 నుంచి 12 వరకు కోదాడలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆబీద్ నదీమ్, సోహెల్, జెలియాజ్ పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్ కాంపిటీషన్‌కు ఎంపికైన విద్యార్థులు

జిల్లా కేంద్ర దవాఖానలో మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

జిల్లా కేంద్ర దవాఖానలో నాణ్యమైన వైద్యసేవలకు కృషి

- జీజీహెచ్ సిబ్బంది డిప్యుటేషన్‌లను రద్దు చేయాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- దవాఖాన సూపరింటెండెంట్‌కు మెమో జారీ చేయాలని ఆదేశం

నీలగిరి, జనవరి 5 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, చిన్నారుల సంరక్షణ కోసం దవాఖానలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ భవనాన్ని అదివారం ఆయన సందర్శించి మాట్లాడారు. వార్డుల్లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రోగులకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాల్లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారని, దీంతో ఇక్కడ సిబ్బంది కొరత ఏర్పడి వైద్యసేవలు అందించేందుకు ఇబ్బందవుతుందని మంత్రి దృష్టికి రావడంతో వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విధుల్లో చేరడానికి మూడ్రోజులు సమయం ఇవ్వాలని, అప్పటికీ రాకపోతే తొలగించి వారి స్థానంలో కొత్త సిబ్బంది నియమించాలన్నారు. తాను దవాఖాన సందర్శనకు వచ్చిన ప్పుడల్లా సూపరింటెండెంట్ అందుబాటులో ఉండడం లేదని, ఆమెకు మెమో జారీ చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. హైదరాబాద్ తరువాత అతిపెద్ద జనాభా కలిగిన జిల్లా నల్లగొండ అని, ఇక్కడ జనరల్ దవాఖానలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో ప్రతిరోజు 1500 మంది ఓపీలు, వెయ్యికి పైగా ఐపీలు రావడంతో పాటు ప్రతినెలా 600 నుంచి 700 డెలివరీలు అవుతున్నాయని చెప్పారు. త్వరలో నిర్మాణం చేయనున్న కొత్త భవనంలో ఒక ఫ్లోర్ మొత్తం ప్రసవాలకే కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం తాత్కలికంగా ఏర్పాటు చేయనున్న భవనానికి శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మాణం చేస్తున్న ఐటీఐ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ డా.పుట్ల శ్రీనివాస్, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డా.నగేశ్, గైనాకాలజి హెచ్ఓడీ డా.స్వరుపారాణి, వార్డు ఇన్‌చార్జి డా.వందన, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు మోహన్‌రెడ్డి ఉన్నారు.

అఖిల భారత యాదవ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గొర్రెల, మేకల డెవలప్‌మెంట్ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్

యాదవులు ఐక్యతతో అభివృద్ధి సాధించాలి : దూదిమెట్ల

మిర్యాలగూడ, జనవరి 5 : యాదవులు ఐక్యతతో రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని గొర్రెల, మేకల డెవలప్‌మెంట్ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ అన్నారు. అఖిల భారత యాదవ సంఘం మిర్యాలగూడ కమిటీ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్‌ను యాదవ రాష్ట్ర విద్యావంతుల వేదిక కోఆర్డినేటర్ డాక్టర్ రమాదేవి వెంకట్‌యాదవ్‌తో కలిసి ఆదివారం ఆయన పట్టణంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఎవరికి నష్టం చేయని జాతి యాదవులదని, జాతి సమగ్రతకు విద్యా, రాజకీయ, ఆర్థిక చైతన్యం ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఆ దిశగా తనవంతు సహకారం అందిస్తానన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకుడు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం భవన నిర్మాణానికి రూ.10లక్షల సాయం చేయాలని ఎంపీ రఘువీర్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, దారం మల్లేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ చిమట మధార్, మాజీ జడ్పీటీసీ మట్టపల్లి సైదులుయాదవ్, కౌన్సిలర్లు మల్గ రమేశ్,చల్లా నాగమ్మ, వెంకన్నయాదవ్, డీబీఆర్ యాదవ్, కృష్ణ, భిక్షం, పెద్దిబోయిన వెంకటరమణ, చిర్ర మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరా పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ

రత్తిపల్లి గ్రామ శివారులో మిషన్‌భగీరథ నీటి సంపును పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ వెంకటేశ్వర్లు

మునుగోడు, జనవరి 5 : మండల కేంద్రంలోని రత్తి గ్రామంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాథగోని రాజేశ్‌గౌడ్ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే శనివారం సమావేశం నిర్వహించి అధికారులను తాగునీరు అందించాలని ఆదేశించడంతో నల్లగొండ ఆర్‌డబ్ల్యూఎస్, సీఈ డి.వెంకటేశ్వర్లు ఆదివారం రత్తిపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీటి